4.3.1994 శుక్రవారం, 12 పేజీలు, సంపుటి: 65, సంచిక: 9, విడిప్రతి: రు 2.00 లు

# జమీన్ రైతు

స్థాపకుడు: నెల్లూరు వెంకట్రామానాయుడు జీవితప్రదాత: నెల్లూరు శ్రీరామమూర్తి,

శుభాకాంక్షలు

హైదరాబాదు మెడినోవా జనరల్ మేనేజరుగా వున్న
లెఫ్టినెంట్ కల్నల్ డా. కె. భాస్కర రెడ్డి గారు
వైద్య రంగంలో విశిష్ట సేవలకు ఆలిండియా మెడికల్ కాంగ్రెస్ వారి
అవార్డు పొందినందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు.
రోటేరియన్ డి.సి. హరిబాబు,
ప్రెసిడెంటు, రోటరీ క్లబ్, నెల్లూరు. ఫోన్: 28359

# ముఖ్యమంత్రి కాళ్ల క్రింద గోతులు!

ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయభాస్కర రెడ్డిని పదవి నుంచి దింపడానికి వ్యతిరేక శక్తులన్నీ సమాయత్త మౌతున్నాయి. గత నెల వరకు విజయభాస్కరరెడ్డిగారి బలం

## అన్ని వైపుల నుంచీ ముట్టడి!

అనుమతించిందని. ఎన్నికలవరకు ఆయనకు ఢోకా లేదని భావిస్తుండిన వారంతా వారం రోజుల నుంచి శరవేగంతో జరిగిపోతున్న మార్పులను చూసి ఆశ్చర్య చకితులౌతున్నారు.

ఎక్కడెక్కడి పుట్టలోని పాములన్నీ పడగలు విప్పి కాటేయడానికి సమాయత్తం కావడం చూసి విస్తుపోతున్నారు. జలగం రాజకీయ పునః ప్రవేశ నిర్ణయం, ముఖ్యమంత్రికి ఏర్పడిన తొలి "జలగండం". ఏదో ఒక రాజకీయ ప్రయోజనం ఆశించనిదే ఇంటికే పరిమితమై వుండిన జలగం వీధికి ఎక్కుతున్నాడని భావించలేము. ఆయన మొదటి పత్రికా ప్రకటనే విజయభాస్కరరెడ్డి విమర్శకు అంకితమైంది. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితిపై కేంద్రానికి నివేదిక ఇస్తానని ఆయన చెప్పడంలోని అంతరార్థం ఎవరికీ బోధ పడడం లేదు. జలగంకు మొదటి నుంచీ ప్రధాని పివితో సత్సంబంధాలు లేవు. ఆయన రాజకీయ సన్యాసం స్వీకరించడానికి అదీ ఒక కారణమే. అటువంటివాడు వున్నట్లుండి అట్లా విరుచుక పడడానికి ప్రధాని నుంచి అందిన ఏదో ఫీలర్ కారణమని వూహించ వలసి వస్తున్నది. రాష్ట్రంలో ఎట్టి పరిస్థితులలో నైనా కాంగ్రెస్‌ను గెల్పించి తీరవలసిన అవసరం పివికి వుంది. స్వరాష్ట్రంలో ఓడితే ఢిల్లీలో ఆయన మాటకు విలువ వుండదు. అందువల్ల వ్యక్తిగత రాజకీయ విభేదాలు విస్మరించి, కాంగ్రెస్ గెలుపుకు దోహద పడగల వారందరినీ కలుపుక పోవడమే పివి వ్యూహమని, అందులో తొలి ముందడుగు జలగం చెవిలో మంత్రం వూదడమని చెప్తున్నారు.

కేంద్రమంత్రి శ్రీ వెంకటస్వామి ప్రవర్తన దీనిని బలపరుస్తున్నది. రాష్ట్రంలో నాయకత్వం మారదమంటూ సంభవిస్తే వెంకటస్వామిని అదృష్టం వరిస్తుందనే ప్రచారం వున్న నేపథ్యంలో, ఆయన పనిగట్టుకొని హైదరాబాదుకు వచ్చి

## పివి పచ్చ జెండా వూపి వుంటాడా?

సిఎంపై రాళ్లువిసిరి వెళ్లాడు. రాష్ట్ర ప్రభుత్వం పనిచేయడం లేదని, ఇట్లానే వుంటే కాంగ్రెస్ గెలవడం అసాధ్యమని

కొరవ 10 పేజీలో




# కాపుల కల్లోలం!

ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా రావులపాళెంలో కాపు నాయకులపై జరిగిన లాఠీచార్జి, అరెస్టులు క్రమంగా కాపు కులస్తుల ఆగ్రహ జ్వాలగా మారి కోస్తాతీరాన్ని కుతకుత లాడిస్తోంది. ఈ విషయమై సోమవారంనాడు రాష్ట్ర శాసనసభలో అధికారపార్టీ, తెలుగుదేశం పార్టీ సభ్యుల మధ్య వాగ్యుద్ధం జరిగి ముష్టియుద్ధం తృటిలో తప్పింది. ముఖ్యమంత్రి శనివారంనాడు రావులపాళెం సందర్శించిన సందర్భంగా కాపులను వెనుకబడిన తరగతుల జాబితాలోకి చేర్చాలన్న డిమాండ్‌పై కాపు రిజర్వేషన్ పోరాట సమితి నల్ల జెండాలు, బ్యాడ్జీలతో ప్రదర్శన నిర్వహించింది. పోరాట సమితి నిరసన ప్రదర్శన జరపకుండా అంతకుముందు రోజే పోలీసులు కొందరు కాపు నాయకుల్ని,

## చిన్న తప్పుతో పెద్ద ఓట్ల కోట బీటలు వారి పోతున్నది!

కార్యకర్తల్ని అరెస్టు చేయటంతో శనివారం నాటి ప్రదర్శన ఉద్రిక్తంగా మారింది. దీంతో పోలీసులు రంగంలోకి దిగి లాఠీలు ఝుళిపించి ముఖ్యమంత్రి పర్యటన కార్యక్రమాన్ని సునాయాసం చేశారు. ఈ సంఘటనపై కాపు కులస్తులంతా ఆగ్రహించి రాష్ట్ర ప్రభుత్వ పదవులు పొందిన కాపుల్ని తమ పదవులకు తక్షణమే రాజీనామా చేయాలని, రాష్ట్రవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి స్పందించి రాష్ట్ర హస్తకళల అభివృద్ధి సంస్థ అధ్యక్షుడు మిరియాల వెంకటరావు ఆదివారంనాడు తమ పదవికి రాజీనామా చేశారు. రాష్ట్ర మంత్రివర్గంలోని మంత్రులు కూడా రాజీనామాలు చేయాలని, లేకపోతే కోస్తాలో వారిని అడుగు పెట్టనివ్వమని

కొరవ 10 పేజీలో

# వృద్ధ సింహం గర్జిస్తున్నది!

మాజీ ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు రాజకీయ పునరాగమనంతో ముఖ్యమంత్రి శ్రీ కోట్ల విజయ భాస్కరరెడ్డి వ్యతిరేక వర్గాలకు కొత్త ఊపు వచ్చింది. ముఖ్యమంత్రికి వ్యతిరేకంగా అసమ్మతి పిల్లి మెడకు గంట కట్టే నాథుడు లేదు కావటంతో కోట్ల వ్యతిరేక వర్గాలు స్తబ్దుగా వుంటున్నాయి. కోట్లకు వ్యతిరేకంగా లోకసభ సభ్యుడు డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి అడపా దడపా విమర్శలు చేస్తున్నప్పటికీ అసమ్మతి నాయకత్వం చేపట్టేందుకు ఆయన విముఖంగా వున్నారు. కేంద్ర, రాష్ట్ర నాయకత్వాలను విమర్శించినందుకు అధిష్టానం ఆయనకు జారీ చేసిన షోకాజ్ నోటీసు వ్యవహారం ఇంకా పెండింగ్‌లో వుండటం వల్ల వై.ఎస్ వెనక్కు తగ్గారు. ఈ సమయంలో శ్రీ వెంగళరావువంటి సీనియర్ తిరిగి రాజకీయ సమరశంఖం పూరించటంతో కోట్ల వారి 'కోట' పై దాడి చేయటానికి మార్గం సుగమమైందని భావిస్తున్నారు. రాజకీయాలనుంచి స్వచ్ఛందంగా రిటైర్‌మెంట్ తీసుకొని విశ్రాంతిగా కాలం గడుపుతున్న వృద్ధ సింహం వెంగళరావును తిరిగి రాజకీయాల్లోకి లాక్కొచ్చి 'కోట్ల' కు సవాలుగా నిలబెట్టాలని వై.ఎస్.రాజశేఖరరెడ్డి కొంతకాలం క్రితమే విఫలయత్నం చేశారు. అయితే తన సొంత జిల్లా ఖమ్మంలో ముఖ్యమంత్రి వేలు పెట్టి కెలకడం ఎక్కువ కావటంతో విధి లేక రెండేళ్ల వయస్సులో మోయలేని

## జలగం రాజకీయ ప్రవేశం ఏ సంచలనాన్ని సృష్టిస్తుందో!

బరువును జలగం తిరిగి తన భుజస్కంధాలపై వేసుకున్నారు.

నేదురుమల్లి జనార్ధనరెడ్డి ముఖ్యమంత్రిగా వున్నప్పుడు జలగం కుమారుడు ప్రసాదరావును మంత్రి వర్గంలోకి తీసుకొని ఖమ్మం జిల్లా వ్యవహారాలను ఆ వర్గానికే వదిలేశారు. కోట్లవారు ముఖ్యమంత్రి అయ్యాక జలగం ప్రసాదరావుకు మంత్రి పదవి దక్కకపోగా జలగం వర్గీయుల్ని వేధించడం ఎక్కువైంది. ఖమ్మం జిల్లాలో జలగం వెంగళరావుకు బద్ధ శత్రువైన మాజీ మంత్రి శీలం సిద్దారెడ్డి ముఖ్యమంత్రికి అత్యంత ఆప్తుడు కావటమేగాక కోట్ల కోటరీలో ముఖ్యుడు కావటంతో జలగం వర్గం అణచివేత కార్యక్రమం నిరాఘాటంగా కొనసాగుతోంది. ఖమ్మం జిల్లాలో జలగం వ్యతిరేక వర్గాల్ని ఒక తాటిపైకి తేవడంతోపాటు జలగం వర్గంలో కూడా చిల్లు పెట్టే కార్యక్రమం ఊపందుకుంది. జిల్లా పరిషత్ మాజీ అధ్యక్షుడు చేకూరి కాశయ్యను, తెలుగుదేశం నుంచి కాంగ్రెస్‌లోకి తీసుకు రావడంలో ముఖ్యమంత్రి చొరవ తీసుకోవటం జలగం వర్గీయుల్ని బాధించింది. అలాగే జలగం కుటుంబానికి మొదటినుంచి నమ్మకస్తుడిగా వున్న కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా నాగేశ్వరరావును జలగం వ్యతిరేకిగా ప్రోత్సహించటంతో ముఖ్యమంత్రి పనిగట్టుకొని తమ వర్గానికి ఉరితాడు బిగిస్తున్నారని జలగం వర్గీయులు భావిస్తున్నారు. జలగం కుమారుడు

కొరవ 10 పేజీలో

# జనార్దన రెడ్డి పుణ్యాన కాంగ్రెస్ టిక్కెట్ల విప్లవం

జిల్లా కాంగ్రెస్ కమిటీలకు మంచిరోజులు రానున్నాయి. ఇటీవల జరిగిన ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికల ఫలితాల విశ్లేషణకు నియమించిన నేదురుమల్లి జనార్దనరెడ్డి, కరుణాకరన్ కమిటీల సిఫార్సుల మేరకు డిసిసిలకు పెద్దపీట వేయనున్నారు. ఎన్నికలకు ముందు ఆదరా బాదరాగా అభ్యర్థుల్ని ఎంపికచేసి జనం మీద బలవంతంగా రుద్దే దుష్ట సాంప్రదాయానికి ఇక మీద తెర దించాలని నేదురుమల్లి కమిటీ చేసిన సిఫార్సులకు ఏఐసిసి అధ్యక్షుడు శ్రీ పి.వి.నరసింహారావు ఆమోదముద్ర వేశారు. ఎన్నికలకు ముందు బ్లాక్

> నాలుగు నెలల ముందే అభ్యర్థుల నిర్ణయం;
> పైరవీలకు ఫుల్‌స్టాప్;
> డిసిసిలకు పెద్ద పీట!

కమిటీల నుంచి అభ్యర్థుల ఎంపికకు సంబంధించిన సమాచారాన్ని డిసిసిలు రాబట్టి ప్రజామోదం, కార్యకర్తల అభీష్టానికి అనుగుణంగా అభ్యర్థుల జాబితాను రూపొందించి పిసిసిలకు పంపుతాయి. ఈ రకమైన పద్ధతి నెహ్రూ కాలంనుంచి వున్నప్పటికీ కాలక్రమంలో గ్రూపు రాజకీయాలు ముదిరి ధనం, రాజకీయ పలుకుబడి ప్రధానపాత్ర వహించి అభ్యర్థుల ఎంపిక అధిష్టానం బలవంతంగా రుద్దేయడం అనవాయితీగా మారింది. జనార్దనరెడ్డి కమిటీ ఈ విషయాన్ని చాలా సీరియస్‌గా తీసుకుంది. స్థానికుల అభిప్రాయానికి విరుద్ధంగా, కార్యకర్తల ఇష్టాయిష్టాలతో నిమిత్తం లేకుండా అభ్యర్థుల్ని ఢిల్లీ పెద్దలు రుద్దే దౌర్భాగ్యం లేకుండా చేయాలని జనార్దనరెడ్డి కమిటీ ప్రధాన సిఫార్సు చేయడంతో నామమాత్రంగా మిగిలివున్న డిసిసిలు మళ్లీ కళకళలాడే అవకాశం కలుగుతోంది. జనార్దనరెడ్డి కమిటీ సిఫార్సుల్ని యధాతథంగా అమలుచేసే పక్షంలో అభ్యర్థుల ఎంపిక మొత్తం మూడు దశల్లో జరుగుతుంది. బ్లాక్‌స్థాయి (మండల) నుంచి అభ్యర్థులకు సంబంధించిన సమాచారాన్ని డిసిసిలు సేకరించి జిల్లా స్థాయిలో ఒక జాబితా రూపొందించి పిసిసి పరిశీలనకు పంపుతాయి. పిసిసిలు కూడా నియోజక వర్గాలవారీగా అభ్యర్థుల విజయావకాశాలకు సంబంధించిన సమాచారాన్ని సేకరించి పిసిసి జాబితాతో పోల్చి, పరిశీలించి రాష్ట్ర స్థాయిలో జాబితా రూపొందిస్తారు. ఈ లోగా పార్టీ అధిష్టానం ఢిల్లీ నుంచి పరిశీలకుల్ని పంపించి నియోజకవర్గాల వారీగా అభ్యర్థుల జాబితాను రూపొందింపజేస్తుంది. ఈ పరిశీలకులు రెండు దఫాలుగా నియోజకవర్గాల్లో పర్యటిస్తారు. తొలి విడత వచ్చిన పరిశీలకుల జాబితాను రెండో విడత పరిశీలకులు పడదోస్తారు. ఆ తర్వాత

కొరవ 8 పేజీలో



కెవిఆర్ చంద్రయ్య కుమార్తె మాధవి, న్యాయవాది సుందరరామరెడ్డి కుమారుడు సునీల్, వీరి వివాహం 24 తేది టౌన్‌హాల్‌లో జరిగింది

# పిల్లి మెడకు గంట కట్టే సాహసికులెవరు?

జిల్లా కాంగ్రెస్ పార్టీలో ప్రత్యామ్నాయ వర్గం ఏర్పాటుకు మళ్లీ ప్రయత్నం ప్రారంభమైంది. ఆరేడు నెలల్లో ఎన్నికలు జరిగే సూచనలున్నందువల్ల, తమ కంటూ ఒక స్వంత వర్గం ఏర్పాటు చేసుకుంటే జిల్లా పెత్తనం సులభంగా కైవశమౌతుందన్న అభిప్రాయంతో నాయకులు కొందరు పథకాలు రచిస్తున్నారు. పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ కెవి రఘునాథ రెడ్డి పర్యటనలో ఈ ప్రయత్నానికి నాందీ ప్రస్తావన జరిగింది. 1978 నుంచి, ఈ పదిహేనేళ్లుగా జిల్లా రాజకీయం శ్రీ నేదురుమల్లి జనార్దనరెడ్డి చుట్టే తిరుగుతున్నది. మధ్య మధ్యలో స్వర్గీయ నల్లపరెడ్డి శ్రీనివాసుల రెడ్డి ఆ పెత్తనాన్ని నివారించడానికి అరకొర ప్రయత్నాలు చేసినా సఫలీకృతుడు కాలేక పోయాడు. ఆయన నిష్క్రమణ తర్వాత ఆ పూసే లేకుండా పోయింది. జిల్లా రాజకీయమంతా ఏకోన్ముఖమే. ఎమ్మెల్యేలు, ఇతర నాయకుల మధ్య తరచు విభేదాలు ఏర్పడుతున్నా, కలహాలు, కీచులాటలు తలెత్తుతున్నా

> జిల్లాలో ప్రత్యామ్నాయ రాజకీయ కూటమికి అంకురార్పణ చేయాలన్న యత్నం ఫలిస్తుందా?

ఇది వారి మధ్యలోనే పరిమితమౌతున్నది తప్ప జనార్దనరెడ్డి ప్రస్తావన వచ్చేసరికి అందరూ ఒకటౌతున్నారింతకాలం. ఆయన ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, దిగిన తర్వాత కూడా అదే పరిస్థితి. మాగుంట - ఆనం వివాదం మనమెరిగినదే కదా! ఒకరికొకరు బద్ధ శత్రువులుగా, మాట పలుకు కూడా లేకుండా కత్తులు దూసుకున్న ఈ రెండు వర్గాలూ జనార్దనరెడ్డినే ఆశ్రయించాయి తప్ప ఇతర నీడ ఏదీ వెతుక్కోలేదు.

ఒకేమాట ఒకే బాణంగా వున్న జిల్లా రాజకీయ వైఖరిని మార్పుచేసి, రెండుగా చీల కొట్టడానికి పడక కుర్చీ పొలిటీషియన్లు కొందరు పనిగట్టుకొని ప్రయత్నిస్తున్నట్లు కన్పిస్తోంది. ముఖ్యమంత్రి శ్రీ విజయభాస్కరరెడ్డికి శ్రీ జనార్దనరెడ్డికి మధ్య పొరపొచ్చాలు ఏర్పడి వున్నాయన్న వార్తలే ఈ ప్రయత్నాలకు ప్రేరకం. ఆ కారణం వల్లనే ఇటీవల కొంత కాలంగా మంత్రి శ్రీ యానాదిరెడ్డి జనప్రియ కొలువుకు వెళ్లడం లేదు. ముఖ్యమంత్రి తనతో


SDB సెక్యూరిటీ సిబ్బంది కావలెను

సెక్యూరిటీ అండ్ డిటెక్టివ్ బ్యూరో. లి

17 కెథడ్రల్ గార్డెన్ రోడ్డు, నుంగంబాకం మద్రాసు- 600 034

10 తరగతి ప్యాసు, 5'6"ఎత్తు, ఛాతి32.35 సెం.మీ 22, 30 సంవత్సరముల వయస్సు కలవారు మొదటి బ్యాచ్ సెలక్షను 7-3-94, 8-3-94 తేదిన నెల్లూరు శివమ్ హోటల్‌లో ఉదయము 9 గంటలకు జరుగును. అభ్యర్థులు Xerox Copy సర్టిఫికెట్లతో స్వంత ఖర్చులతో హాజరు కావలెను. వివరములకు సంప్రదించండి.

S.V. Kesava Rao, DSP(Retd)

7th Cross Road, Z.P. Colony, Nellore-4 Phone: 24570

CROWN-TV



అధీకృత సేల్స్ & సర్వీస్ డీలర్:

స్టీరియో సౌండ్స్ ట్రంక్‌రోడ్, నెల్లూరు

ఫో: 25428

మీ అభిరుచులకు అనుగుణంగా
సింహపురి పట్టణంలో మొట్టమొదటిసారిగా
పూర్తి ఎసి సౌకర్యంతో 2.3.94 తేదీన

హోటల్ శ్రీ తులసి ఎసి

(విజిటేరియన్ & నార్త్ ఇండియన్ ఫుడ్స్)

రాధా థియేటర్ ఎదురుగా, జొన్నలగడ్డవారి వీధి, నెల్లూరు.

ప్రారంభించబడినది

☞ వివాహాది శుభకార్యాలకు ఆర్డర్స్ పై సప్లై చేయగలవారము.

☞ మా రూఫ్ గార్డన్ నందు పార్టీలు అరేంజ్ చేయబడును.

మీ ఆశీస్సులు కోరుచూ

హోటల్ శ్రీ తులసి (ఎసి) యాజమాన్యం

# నెల్లూరు నలుచెరగుల్లో
## విహార్మకుడు

### విజయమహల్ బ్రిడ్జికి జనార్దన రెడ్డి విముక్తి

విజయమహల్ రైల్వే లెవల్ క్రాసింగ్ వద్ద బాక్స్ టైపు అండర్ బ్రిడ్జి నిర్మాణం విషయంలో ఏర్పడిన అవరోధాలన్నింటినీ మాజీ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. జనార్దన రెడ్డి తొలగింప జేశారు. 25 తేది సాయంత్రం నెల్లూరుకు వచ్చిన ఆయన్ను సింహపురి సేవా సమితి కన్వీనర్ శ్రీ అనం వివేకానంద రెడ్డి కలిసి ఒక వినతి పత్రం సమర్పించారు.

జనార్దన రెడ్డి గారు వెంటనే స్పందించి, ప్రక్క రోజు ఉదయమే ఢిల్లీలోని రైల్వే ఉన్నతాధికార్లతో, హైదరాబాదులోని జనరల్ మేనేజర్‌తో సంప్రదింపులు జరిపారు. మాగుంట సుబ్బరామ రెడ్డి గారి ప్రైవేటు బ్రిడ్జి నిర్మాణంలో వున్నందు వల్ల ఒకే ట్రాక్ పై దగ్గర దగ్గరగా రెండు పనులు ఒకేసారి చేపట్టడం సమంజసం కాదని రైల్వే అధికారులు అభ్యంతరం చెప్పినప్పటికీ, ఆయన పట్టుదలగా ఢిల్లీ పెద్దల చేత ఒత్తిడి తెచ్చి, వెనువెంటనే విజయమహల్ బ్రిడ్జి నిర్మాణానికి సమ్మతింప జేశారు. వారం రోజుల లోపల కట్టడానికి అవసరమైన గర్డర్లు, ఇతర పరికరాలు విజయమహల్ గేటు వద్దకు చేరుకుంటాయి. ఈ మేరకు ఆయన స్పష్టమైన హామీ పొందారు. మునిసిపాలిటీ నుంచి ఆత్మకూరు బస్టాండు బ్రిడ్జికి సంబంధించిన పాత బాకీ తమకు రావలసి వుందని, అది కట్టినంత వరకు ఈ బ్రిడ్జి పని మొదలు పెట్టలేమని జీఎం అసహాయత ప్రదర్శించినా, రైల్వే బోర్డు ఉన్నతాధికారుల చేత సమస్యను పరిష్కరింప జేశారు.

జనార్దన రెడ్డి గారు మనసు పెట్టి ఒక పని చేపడితే అది పూర్తయ్యేవరకు నిద్ర కూడా పోరు. ఆయన మాటను అధికారులూ కాదనలేరు. పదిహేనేళ్లకు పైగా నానుతున్న ఈ సమస్య నుంచి విముక్తి కల్పించినందుకు బాలాజీనగర్ వాసులు ఆయనకు కృతజ్ఞులై వుంటారు.

### చవకబారు సారాకు ముగ్గురు ఆహుతి

చీప్‌లిక్కర్‌గా పిల్చబడే రంగు కల్పిన సారా త్రాగి, ఇందుకూరు పేట దగ్గర కొత్తూరు మజరా పల్లెపాళెంలో 27 తేది ఉదయం ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మరణించారు- ఒంటెద్దు బండి తోలుకుని బ్రతుకు గడిపే నిరుపేద లేబారు రామచంద్రయ్య(52) అతని కుమారుడు శేఖర్ (17) మరొక రామచంద్రయ్య అత్త అత్తిపాటి రమణమ్మ (72) ఈ దారుణ వ్యసనానికి బలైనారు.

26 తేది రాత్రి శేఖర్ ఇంటికి వస్తుండినప్పుడు రోడ్లో బ్రాంది సీసాలున్న సంచి ఒకటి దొరికిందట. దాన్ని తెచ్చుకుని తలా ఒక సీసా పట్టించారు. అర్ధరాత్రి అయ్యేటప్పటి ఆ విష ప్రభావం సోకింది. వెంటనే నరుకూరులో ఒక డాక్టరుకు చూపించారు; ఆయన వారిని నెల్లూరు రామచంద్రారెడ్డి ఆస్పత్రికి తరలించారు. అప్పటికే సమయం మించిపోయింది. తెల్లారే సరికి ముగ్గురూ చనిపోయారు. ఆ సీసాలపైన డాక్టర్ సెల్లార్ బ్రాంది అనే పేరు, 283-9007 నంబరు, 27-1-1994 తేదితో కూడిన ప్రైవేట్ సీలు వున్నాయట. అయితే అవి ఎవరు తయారుచేసింది, రోడ్లో ఎవరు పారేసి వెళ్లింది తెలియలేదు. అసలది చీప్ లిక్కరేనా లేక ఇతర ద్రావకమేదైనా ఆ సీసాల్లో పట్టివుంచి త్రాగారా అన్నది తెలియదు. శాంపిల్స్ హైదరాబాదు లేబరేటరీకి పంపించి వున్నారు.

బంధువు లెవరైనా కక్షగట్టి విష ప్రయోగం చేశారా అన్న అనుమానమూ వుంది. విచారణలో కాని ఏమీ తేలదు.

### వసంత దీక్ష విరమణ

రైతులు తాము పండించే ఉత్పత్తులను స్వేచ్ఛగా రవాణా చేసుకునేందుకు అనుమతించాలని కోరుతూ శ్రీ పెళ్లకూరు వసంత కుమార్ రెడ్డి 25 తేది ప్రారంభించిన నిరాహార దీక్షను, 28 తేది సాయంత్రం పోలీసులు బలవంతంగా విరమింప జేశారు. మూడు రోజులలో

కొరవ 6 పేజీలో


సొంత ఇల్లు ఈ కాలం గగనకుసుమం
అయినా మేము అందిస్తున్నాం మీ కందుబాటులో
అందం, ఆకర్షణీయం, దృఢం
అన్ని ఆధునిక సౌకర్యాలతో మీ బడ్జెటుకు
అనువైన అపార్టుమెంట్‌ను మీ స్వంతం చేసుకోండి
స్వయంగా వచ్చి ఆ లాభదాయక విధానమేమిటో తెలుసుకోండి!



విజయసాయి అపార్ట్‌మెంట్స్
15/981, వెంకట్రామపురం, నెల్లూరు.

మినీ బైపాస్ రోడ్డు అనుకొని, గృహప్రవేశానికి త్వరత్వరగా రెడీ అవుతున్నాయి

సౌకర్యాలెన్నో
* 830 నుంచి 935 చ.అ. విశాలమైనవి
* నిర్మాణంలో నాణ్యతకు తిరుగులేదు!
* బ్యాంకుల నుంచి హోం లోన్ సదుపాయం
* రెండు బెడ్‌రూముల ఫ్లాట్స్!

సుఖాలూ అన్ని!
* చెప్పిన సమయానికి ఇల్లు స్వాధీనం
* లిఫ్ట్, పుష్కలంగా నీరు, మంచి గాలి
* వాస్తు ప్రకారం ఇల్లు అమరిక
* పార్కింగ్ స్థలం, భూకంపాల నుంచి రక్షణ.

ప్లానింగ్, సూపర్‌విజన్
శ్రీ భారత్ బిల్డర్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు.
ఫోన్: 29363

వివరాలకు సంప్రదించండి
శ్రీ విజయసాయి కన్‌స్ట్రక్షన్స్
సాయిబాబా కాంప్లెక్స్
ట్రంకురోడ్డు, నెల్లూరు -1.
ఫోన్: 26712




నూతన దృశ్య సృష్టి
తక్కువ ధరలో ఎక్కువ మన్నికైన
PH:23446
PHILIPS
ఫిలిప్స్ టి.వి.లు
రేడియోలు - స్టీరియోలు
సేల్స్ & సర్వీస్ డీలర్స్:
SS పాయింట్
17/125 ట్రంక్‌రోడ్
హోటల్ రమాకోట్ ఎదురుగా
నెల్లూరు



నిర్మల డీలక్స్ వక్కపొడి
మ్యారేజి సీజన్‌కు గాను ప్రతి కిలోకు 100 గ్రాముల డీలక్స్ వక్కపొడి మార్చి 30 వరకు ఫ్రీగా ఇవ్వబడును. అడిగి తీసుకోండి.
నిర్మల వక్కపొడి
టి.వి.ఎస్. కళ్యాణసదన్ ఎదురుగా
నెల్లూరు - 1. ఫోన్: 24796


మరణం




శ్రీ సి.వి. కృష్ణయ్య
గూడూరు
2.3.94 తేదీ పరమపదించిరి
వారి ఆత్మశాంతికై భగవంతుని ప్రార్థిస్తూ
C.V.C. మైనింగ్ కంపెనీ
గూడూరు

ఫోన్: 23538

# NCS కోచింగ్ ఇన్‌స్టిట్యూట్

రోహిణీనగర్ (ముత్తుకూరు రోడ్డు) నెల్లూరు - 524 003. (A.P.)

(EAMCET - 93 లో 41 ఇంజనీరింగ్ సీట్లను
మరియు 6 మెడికల్ సీట్లను సాధించిన సంస్థ)




# EAMCET - 94

ఇంజనీరింగ్ మరియు మెడికల్ ప్రవేశ పరీక్షలకు

**SHORT TERM** కోచింగ్ క్లాసులు **8.4.94** నుండి ప్రారంభం.

**MEDIUM:** ఇంగ్లీషు / తెలుగు

అనుభవపరులైన అధ్యాపకులచే ఉత్తమ శిక్షణ

బాలికలకు ప్రత్యేక హాస్టలు వసతి కలదు.

నెల్లూరులో నివసించు విద్యార్థినులకు బస్సు సౌకర్యము కలదు.

రూ. **250/-** పంపి సీటు రిజర్వు చేసికొనవచ్చును.

పూర్తి వివరములకు NCS ఆఫీసు నందు సంప్రదించండి.

**- K.S. Rao**
DIRECTOR

Edited, Printed and Published by N. Dolendra Prasad at Zaminryot Press. OFFSET Printing at Nayagara Paper Products (India) Ltd.,